## సర్కిల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**దశ, పెద్ద అంబర్ పేట :** నగరంలోని ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని సర్కిల్ 11 నార్త్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ సామాజిక సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకోనున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు బి. కిరణ్, నర్సింహులు , సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్లు , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు .

## రాఘవాపురం ఎక్స్ రోడ్‌లో ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ఘన స్వాగతం



**దశ సూర్యాపేట ప్రతినిధి :** ఖమ్మంలో యాదవ సంఘం సన్మాన సభ ముగించుకుని తిరుగు ప్రయాణమైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు మోతే మండలం రాఘవాపురం ఎక్స్ రోడ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. పీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద స్థానిక నాయకులు ఆయనను ఆపి, ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్య గంగరాజు యాదవ్, కోల రవి, బానోత్ రవి, దుశర్ల మల్లయ్య, ఇతర గ్రామ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

❖ వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, పోతు భాస్కర్ లు



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, పబ్లిక్ క్లబ్ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ కింద ఫ్రూట్ కట్ చేసి సుమారు 500 మంది పేద ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తో పాటు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది దంపతులు హాజరై స్వయంగా వడ్డించారు.ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్ కక్కిరేణి శ్రీనివాస్ , కక్కిరేణి చంద్రశేఖర్, కలకోట లక్ష్మయ్య, బిక్కు మల్ల కృష్ణ, శ్రీరంగం రాము,వెంపటి శబరినాథ్, మిట్టపల్లి రమేష్ , తేరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్ అయ్యప్ప విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25న తెలంగాణ రాజకీయాల్లో నూతన శకం – కవితక్క నాయకత్వంలో కొత్త పార్టీ ఆవిర్భావం!

❖ శంకర్ పల్లిలో ఘనంగా రాజకీయ పార్టీ ఆవిర్భావ ప్రకటన పోస్టర్ విడుదల

❖ తెలంగాణ అస్తిత్వమే జెండా.. సామాజిక న్యాయమే అజెండాగా రాబోతున్న నూతన పార్టీ.

❖ మేడ్చల్ 'అద్వయ కన్వెన్షన్' సభకు లక్షలాదిగా తరలిరావాలి: కప్పాటి పాండురంగా రెడ్డి, రామిడి వెంకట్ రెడ్డి పిలుపు



**దశ, శంకర్ పల్లి:** తెలంగాణ గడ్డపై మరో రాజకీయ ఉద్యమానికి నాంది పలుకుతూ, ఈనెల 25న ప్రకటించనున్న కొత్త రాజకీయ పార్టీ ఏర్పాట్లపై శంకర్ పల్లి మండల కేంద్రంలో భారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. కొలాన్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కె.శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ ఆవిర్భావ ప్రకటన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశం అనంతరం కప్పాటి పాండురంగా రెడ్డి, రామిడి వెంకట్ రెడ్డి సంయుక్తంగా విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణలోని సబ్బండ వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా, తెలంగాణ అస్తిత్వంతో ఈ పార్టీ పురుడుపోసుకోబోతోంది. తెలంగాణప్రజాగొంతుకకవితక్కనాయకత్వంలో ఈ పార్టీ ప్రజల మద్దతుతో తిరుగులేని శక్తిగా ఎదగడం ఖాయం అనీ దీవ వ్యక్తం చేసారు. ఈనెల 25వ తేదీన మేడ్చల్, మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్ లో జరిగే నూతన రాజకీయ పార్టీ ప్రకటన సభను విజయవంతం చేయాలని వారు కోరారు. తెలంగాణ యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కవితక్క నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.ప్రశాంత్ గౌడ్, సయ్యద్ ఇల్యాస్, నరేష్ గౌడ్, అనుదీప్ రెడ్డి, శ్రీకాంత్, కిషోర్, భాస్కర్ రెడ్డి, మణిదీప్, మనీ, చింటూ, ఎత్తరి గణేష్, గౌతమ్ రెడ్డి, వంశీ, గిరి, శెట్టి రాజు, రాయగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటి పన్ను బకాయిలపై 5% రాయితీ

**దశ, నాగోల్ :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కిల్11 ప్రజలకు ఇంటి పన్ను బకాయిల చెల్లింపుపై 5 శాతం మినహాయింపు ప్రకటిస్తూ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి తెలిపారు. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలను సమయానికి చెల్లించేందుకు ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ రాయితీని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏప్రిల్ 1, 2026 నుండి ఏప్రిల్ 30, 2026 వరకు బకాయిలను చెల్లించే వినియోగదారులు ఈ 5 శాతం డిస్కౌంట్‌ను పొందవచ్చని స్పష్టం చేశారు. ఈ రాయితీ పరిమిత కాలం పాటు మాత్రమే అందుబాటులో ఉంటుంది. గడువు ముగిసిన తర్వాత ఎలాంటి మినహాయింపు వర్తించదని హెచ్చరించారు. అందువల్ల సర్కిల్11 పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ బకాయిలను వెంటనే క్లియర్ చేసుకోవాలని సూచించారు. అలాగే, నిర్దిష్ట గడువులోపు బకాయిలు చెల్లించని వారిపై జరిమానాలు విధించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నగర అభివృద్ధి, సేవల మెరుగుదల కోసం సమయానికి పన్నులు, బిల్లులు చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యతగా పేర్కొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన నేత బాబూ జగ్జీవన్ రామ్



❖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి.

❖ మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి తో కలిసి జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన ఎస్వీరమణారెడ్డి.

**దశ, రంగారెడ్డి :** సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డిలు అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ మంత్రిగా , ఉప ప్రధానిగా దేశంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఘనత బాబూజీ కి దక్కిందన్నారు. బాబూజీ ఆశయాల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని వారు కోరారు. సామాజిక , ఆర్థిక సమానత్వం సాధించినప్పుడే సమాజం అన్ని రంగాల్లో పురోగతి చెందుతుందని చెప్పారు. నియోజక వర్గ యువజన విభాగం అధ్యక్షుడు జెర్కోని రాజు , కౌన్సిలర్లు చిలుకల బుగ్గరాములు , గూడూరు గిరి , మంద జయ , కొంద్రు ప్రవీణ్ కుమార్ , దాసరి మురళీకృష్ణ , కొండిగారి త్రిలోక్ కుమార్ , బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి నృసింహుని సన్నిధిలో యశస్విని రెడ్డి..

**దశ యాదగిరిగుట్ట:** యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దర్శించుకుని స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలుతో ఆశీర్వదించారు. వారికి ఆలయ ఇంచార్జ్ రాజన్ బాబు స్వామి వారి చిత్రపటాన్ని, మహాలడ్డు ప్రదం అందజేశారు.

## యాదాద్రిలో భక్తుల రద్దీ



**దశ,యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిలాడింది. ఆదివారం సెలవు దినంతోపాటు వరుస సెలవులు రావడంతో నారసింహుడిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో తిరుమాడవీధులు, క్యూ కాంప్లేక్స్ సందడిగా మారాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో క్యూలైన్లు,ప్రసాదవిక్రయశాల,లక్ష్మీపుష్కరిణి,కల్యాణకట్ట భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి ధర్మదర్శనానికి 3 గంటలు, వీవీ ఐపీ దర్శనానికి 2 గంటల సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు. సుమారు 50 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం నిర్వహించారు.స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా సాగింది. ఉత్సవ మూర్తులను ద్వివ మనోహరంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవ నిర్వహించారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణ తంతు చేపట్టారు. శ్రీలక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్యతిరు కల్యాణ తంతును జరిపారు. స్వామివారి కల్యాణంలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారు జామునే ఆలయ తలుపులు తెరిచిన అర్చకులు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. ఖజానాకు రూ. 42,25,140 లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో భవానీ శంకర్, అదనపు ఈవో నవీన్,తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ద్వారం మ్యూజిక్ అకాడమీ(కుమారి కావ్య అలేఖ్య) హైదరాబాద్ వారి బృందముచే భక్తి సంగీత కార్యక్రమము నిర్వహించారు. ఆలయ ఎస్ వి ఎఫ్ ఆర్ ఐ శేషగిరిరావు శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ ప్రభు, కనకయ్య తిరుపతి సిద్దు ఆలయ సిబ్బంది ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.